- వైభవంగా సద్దుల బతుకమ్మ సంబురాలు
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు
- పూలవనాలను తలపించిన పల్లెలు, పట్టణాలు

# తీరొక్క పూల జాతర





సిద్దిపేట రూరల్ : ఇర్కోడులో బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులు



సిద్దిపేట రూరల్ : పుల్లూరులో బతుకమ్మ సంబురాలు

## బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత

సిద్దిపేట, అక్టోబర్ 22 : సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సిద్దిపేటలో జరిగిన వేడుకల్లో మంత్రి తన్నీరు హరీశ్‌రావు సతీమణి శ్రీనిత, మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి సతీమణి మున్సిపల్ కౌన్సిలర్ కవిత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజితావేణుగోపాల్‌రెడ్డితో కలిసి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో, పార్వతీదేవి గుడి, సంతోషిమాత దేవాలయంలో, నందిని శ్రీనివాస్ ఇంటి వద్ద, శివాజీ నగర్‌లోని కొండం సంపత్‌రెడ్డి నివాసం వద్ద జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాలొని బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల్లో సందడిగా ప్రధాన కూడళ్లు

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 22 : సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. తొమ్మిది రోజులపాటు సాగిన ఆడబిడ్డల ఆటపాటలతో పల్లెలు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడింది. సిద్దిపేట రూరల్ మండలంలోని గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు తీరొక్క బతుకమ్మలతో అలరించాయి. ఆడపడుచుల బతుకమ్మ పాటలు ఉత్సాహం నెలకొంది. బతుకమ్మలను అందంగా పేర్చి వాటి చుట్టూ లయబద్ధంగా సాగిన ఆటపాటలతో గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు ఆహ్లాదంగా మారాయి. కాళేశ్వరం జలాలతో నిండిన చెరువులను చూసిన బంధుగణం మనసులు ఉప్పొంగాయి. ఎటూ చూసిన పచ్చదనంతో పల్లెలు పరుచుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామాల్లోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.



సిద్దిపేట రూరల్ : పెద్దలింగారెడ్డిపల్లిలో బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులు



సిద్దిపేట మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత



చిన్నారులతో కలిసి బతుకమ్మలను తీసుకువస్తున్న మహిళ



చిన్నకోడూరు : చంద్లాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ



బతుకమ్మతో మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత



పారుపల్లి వీధిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలది

- జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ

చిన్నకోడూరు, అక్టోబర్ 22 : పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక పండుగలన్నీ అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్లాపూర్‌లో సద్దుల బతుకమ్మ సంబురాల్లో జడ్పీ చైర్‌పర్సన్ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. జిల్లా వ్యాప్తంగా ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళారవిగౌడ్, ఎంపీటీసీ దుర్గారెడ్డి, అల్లీపూర్ సొసైటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ బి.వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రమౌళి గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



సిద్దిపేట పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మలతో మహిళలు,యువతులు



సిద్దిపేట రూరల్ : రాఘవాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు